# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





## 24 గంటల కరంట్‌తోనే రైతులకు మేలు

జనగామ రూరల్, నవంబర్ 23: వ్యవసాయానికి సీఎం కేసీఆర్ 24 గంటల కరంట్ ఇస్తుండడంతోనే రైతులకు మేలు జరుగుతున్నది. కాంగ్రెస్ నేతలు మాత్రం మూడు గంటల కరంట్ చాలని చెబుతున్నరు. ఇట్లయితే వ్యవసాయం చేయలేము. వీరి మాటలు వింటే రైతులంతా ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడింది. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పుడి నుంచి రైతులకు 24 గంటల కరంట్ ఇస్తున్నారు. ఎలాంటి రంది లేకుండా వ్యవసాయం చేసుకుంటున్నాం. ఎప్పుడు వెళ్లినా పొలంలో బోరు మోటరు చాలు చేసుకుంటున్నాం. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవడం మాతోని సాధ్యం కాదు. ఖర్చు కూడా పెరుగుతది. ఆమోటర్‌తో కరంట్ సమస్య కూడా వస్తుందని చెప్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు మళ్లీ కష్టాలు తప్పవు. అందదుకే వాళ్లను అధికారంలోకి తెచ్చే ప్రసక్తి లేదు. సీఎం కేసీఆర్‌కే మా ఓటు.

– పుప్పాల కరుణాకర్, రైతు, సిద్దెంకి

## 3 గంటలైతే మూల కూడా పారదు..



స్టేషన్ ఘన్‌పూర్ : మూడు గంటల కరెంట్‌తో ఎకరం పొలంలో ఒక్క మూల కూడా పారదు. మూడు గంటల కరెంట్‌తో ఎన్ని ఎరాలు పారిస్తరో.. ఎన్ని పుట్లు పండిస్తరో.. రేవంత్ రెడ్డి గాని, కాంగ్రెస్ నాయకులు చెప్పాలి. అసలు వారు దిమాక్ ఉండి మాట్లాడుతున్నరా? వ్యవసాయం మీద అవగాహన ఉండే మాట్లాడుతున్నారో మా రైతులకు మాత్రం తెల్వడం లేదు. 10 హెచ్‌పీ మోటర్ పెడతామంటాంద్రు, 10 హెచ్‌పీ మోటర్లతో గంటలో బావిలో నీళ్లు అయిపోయి మోటర్లు కాలిపోతే, పంటలు ఎండిపోతే ఈ కాంగ్రేసోళ్లు బాధ్యత వహిస్తరా? అందుకే కాంగ్రెస్ పాలనలో వారు ఇచ్చిన కరెంట్‌తో పంటుల పండించలేకనే రైతులు భూములను, ఇళ్లను వదిలి దేశాల పంటి పోయింద్రు. ఇప్పుడు కేసీఆర్ పుణ్యమా అని పుట్టిన ఊళ్లే ఉంటూ, ఉన్న వ్యవసాయం చేసుకుంటూ రైతులం సంతోషంగా ఉంటున్నరు. మా జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్‌కు అండగా ఉంటం, కారు గుర్తుకు ఓటేస్తం.

– ఎడమ అశోక్, రైతు, తాటికొండ



## 'కరెంట్'తో చేతినిండా పని..

జనగామ చౌరస్తా, నవంబర్ 23 : నేను 37ఏళ్లుగా కట్టె కోత మిషన్‌లో పని చేస్తున్న. నా అనుభవంలో పదేళ్ల కింద కరెంట్ నాలుగు గంటలే ఇచ్చేది. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మళ్ల మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3గంటల వరకు కరెంట్ ఉండేది. దీంతో పొద్దంతా ఖాళీగా గడిపేది. దర్వాజలు, కిటికీలు, వెంటిలెటర్ల కర్ర సైజులను సకాలంలో తయారు చేసి అందించలేక పోయేవాళ్లం. గిరాకీ కూడా దెబ్బతినేది. మా సేట్లకు వ్యాపారం సరిగా నడవకపోయే సరికి లేబర్లకు జీతాలు కూడా టైమ్‌కు ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు. దీంతో ఒక్కో కర్ర కోత మిషన్లలో మూడు, నాలుగు లక్షలు పెట్టి జనరేటర్లను కొనుక్కొచ్చి మిషన్లు నడిపించేది. ఇవాళ ఆ పరిస్థితి లేదు. కరెంట్ నిత్యం ఉంటుంది. మాకు చేతి నిండా పని దొరుకుతుంది. టైమ్‌కు జీతాలు కూడా వస్తున్నాయి.


– సొప్పరి శ్రీరాములు, కట్టె కోత మిషన్ మేస్త్రీ, జనగామ

## 3 గంటల కరెంట్‌తో ఒక్క మడి తడవదు



రఘునాథపల్లి నవంబర్ 23:.వ్యవసాయంపై అవగాహన లేకుండా టీ–పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంట్ చాలని చెప్పడం విడ్డూరంగా ఉంది. దీంతో ఒక్క మడి కూడా తడవదు. నేను మూడు ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నా. తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తుండడంతో మోటర్ల ద్వారా పంటలు బాగా పండిస్తున్నా. కాంగ్రెసోళ్లు చెప్పిన్నట్లు కరెంట్ ఇస్తే మళ్లీ రాత్రిపూట బావుల కాడికి పోవాలె. పాములు, తేళ్లతో ప్రాణాలు పోగొట్టుకోవాలె. అప్పటి బాధలు గుర్తు చేసుకుంటేనే కన్నీళ్లొస్తయి. అలాంటి కష్టాలు రాకూడదు. మనసున్న మారాజు సీఎం కేసీఆర్ 24 గంటల కరెంటు ఇవ్వడంతో కష్టాలు లేకుండా సాఫీగా వ్యవసాయం చేసుకుంటున్నం. బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు ఉంటుంది.

–ఎండీ జమీల్, రైతు, ఫత్తేషాపురం




- మూడు గంటల కరెంటు ఏ మూలకు సరిపోదు
- ధరణి వద్దంటున్న ఆ పార్టీని ఎవరూ నమ్మరు
- దళారుల రాజ్యం రానే వద్దు
- మునుపటి రోజులు చీకటి రోజులే
- స్పష్టం చేస్తున్న రైతులు, ప్రజలు
- అండగా ఉన్న బీఆర్ఎస్‌కే మద్దతంటూ జేజేలు

### రేవుకచ్చిన ఎవుసాన్ని ఖరాబు చేయద్దు

'కాంగ్రెస్ హయాంల రాత్రింబవళ్లు కలిపి రైతులకు కరెంటిస్తే బావుల కాడనే కాపుగాసినం. సబ్ స్టేషనోళ్లకు ఫోన్‌జేసి కరెంటు ఎప్పడస్తదని అడిగితే మాకేం తెల్వదు.. పైననే పోయిందనేటోళ్లు.. రాత్రిపూట టార్చిలైట్లు పట్టుకొని బాయిల కాడికి పోయి నీళ్లు పారించినం. గంతెందుకు ఊళ్లె ఎవలన్న సచ్చిపోతె స్నానాలకు కూడా మోటరు వెట్టుదామంటే కరెంటు ఉండకపోవు' అంటున్నారు రైతులు. కాంగ్రెస్ పాలన అంతా చీకటి రోజులని, తెలంగాణ వచ్చాక బీఆర్ఎస్ పాలనలోనే తమ బతుకులు బాగుపడ్డాయని చెబుతున్నారు. నాడు ఎరువులు, విత్తనాల కోసం క్యూలో నిల్చునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు దేనికీ బాధపడే పరిస్థితి లేదని అంటున్నారు. ధరణిని తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యమే వస్తదని, రోజురోజుకూ పంచాయితీలు పెరుగుతయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు వల్లనే భూములకు విలువ పెరిగిందని, ఇప్పుడు మళ్లీ రైతులను ఆగంజేసేందుకు కాంగ్రెస్ నాయకులు ఏవేవో మాట్లాడుతున్నారని మండిపడుతున్నారు. 'రైతుల గురించి ఏనాడూ ఆలోచించని కాంగ్రెస్ మాకెందుకు.. ఎప్పుడూ మా శ్రేయస్సు కోరే కేసీఆరే మళ్లీ రావాలి' అని కుండబద్దలు కొడుతున్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 23



## ఇప్పుడు కరెంట్ సమస్య లేదు..

పాలకుర్తి, నవంబర్ 23 : తెలంగాణ రాక ముందు వ్యవసాయం చేసేందుకు నానా కష్టాలు పడ్డాం. వడ్డీలకు అప్పులు తెచ్చి ఎరువులు, పెట్టుబడికి ఉపయోగించేవాళ్లం. నిత్యం అప్పులు తెచ్చే వ్యవసాయం చేసేవాళ్లం, దీంతో వ్యవసాయం చేయలేక బతుకుదెరువుకు పట్టణం వెళ్లాలి అనిపించేది. స్వరాష్ట్రంలో రైతు కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ రైతు బంధు అమలు చేశారు. నా పేర ఎకరం, మా తండ్రి పేర మూడు ఎరకాల భూమి ఉంది. ఉన్న పొలంలో వరి పెట్టాం. రైతు బంధుతో వచ్చిన పైసలతో నాట్లు వేసి ఎరువులు కొన్నాం. రూ.20వేలతో పంటల పెట్టుబడి సాయం అందుతోంది. మూడు గంటల కరెంట్ ఇస్తే రైతులకు మళ్లీ కష్టాలు వస్తాయి. ఒకే సమయంలో రైతులందరూ 10హెచ్‌పీ మోటర్లు ఉపయోగించడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ మరమ్మతులకు గురవుతాయి. నాడు కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగానే పంటలకు ఉచితంగా 24గంటల కరెంట్ అందుతున్నది. నాటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక రాష్టం వస్తే తెలంగాణ ఆంధకారం అవుతుందని అన్నారు. రాష్టాన్ని పరిపాలించుకోలేరు అన్నారు. సీఎం కేసీఆర్ విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపారు. ఇప్పుడు 24గంటల పాటు నిండుగా కరెంట్ ఇస్తున్నారు. రెండు పంటలు వరి సాగుచేస్తున్నా. గతంలో సాగు చేసేందుకు నానా కష్టాలు పడేవాణ్ని. రైతు బంధు, 24గంటల కరెంట్‌తో మా కష్టాలన్నీ తీరిపోయాయి. రంది లేకుండా పొలం పనుల్లో నిమగ్నమవుతున్నాం. వ్యవసాయం చేయాలంటే చాలా సంతోషంగా ఉంది. అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితి చాలా మారిపోయింది. తెలంగాణలో వ్యవసాయం చేయడానికి సంబురంగా ఉంది. 10హెచ్‌పీ మోటర్ బిగించుకోవడం రైతులకు సాధ్యం కాని పని. ఇబ్బందులు ఎదురవుతాయి. 24గంటల విద్యుత్‌తోనే రైతులకు మేలు జరుగుతుంది.

– పసుల యాకన్న, యువ రైతు, పాలకుర్తి

## 'ధరణి'తోనే సమస్య తీరింది

లింగాలఘనపురం : నాకు మా గ్రామంలో సర్వే నంబర్ 195లో వారసత్వంగా 20 గుంటల భూమి వస్తుండేది. మాండలిక వ్యవస్థ వచ్చినా.. నా సమస్య తీరలేదు. కార్యాలయాల చుట్టూ తిరిగినా పని కాలేదు.. ధరణి వచ్చాక వారసత్వ భూములకు ఆప్షన్ ఇచ్చింద్రు. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నా.. దరకాస్తుకు ఎకరానికి రూ.5 వేలుండగా, అర్ధ ఎకరానికి రూ.2500 చెల్లించా. ఇప్పుడు ఈ భూమిపై హక్కులు రావడంతో మిరప చేను వేసుకుంటున్నా. తప్పి దారిన కాంగ్రెస్‌కు ఓటేస్తే గింత మంచి ధరణికి మంగళం పలుకుతది. మళ్లీ దళారులదే రాజ్యమవుతది.

–గోసంగి నర్సింహ, రైతు, గుమ్మడవెల్లి



## పట్టా చేసుకున్న వెంటనే మ్యుటేషన్..



స్టేషన్ ఘన్‌పూర్ : ధరణి పోర్టల్ లేక ముందు పట్టా చేసుకున్న భూములకు మ్యుటేషన్ కావాలంటే ఇతర పనులను వదులుకుని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేది. అయినా పనులు కాకపోవడంతో విసిగి చెంది పైసలు ఖర్చు పెట్టనిదే పనయ్యేది కాదు. కానీ, తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతుల బాధను తీర్చింద్రు. నేడు పట్టా చేసుకున్న వెంటనే ఆన్‌లైన్‌లో పేరు రావడంతో పాటు మ్యూటేషన్ కూడా వెంటనే అవుతంది, వారం రోజుల్లో ఇంటికి పట్టా పాస్ బుక్ వచ్చేస్తోంది. కాంగ్రెస్సోళ్లు ధరణి తీసివేస్తామని ప్రచారం చేస్తున్నరు. రైతులను ఆదుకోకున్నా పర్వాలేదు కానీ, అన్యాయం చేయొద్దు.. అన్యాయానికి మారుపేరుగా ఉన్న కాంగ్రెస్సోళ్లుకు రైతులు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నరు. నేడు కేసీఆర్ పుణ్యమా అని రైతులు టెన్షన్ లేకుండా కంటి నిండా నిద్ర పోతున్నరు. ప్రజలను ఆదుకుంటున్న బీఆర్ఎస్‌కే మేము ఓటేస్తం.

–పురమాని రజాక్ యాదవ్, రైతు, నమిలిగొండ

## భూముల భద్రతకే 'ధరణి'..



బచ్చన్నపేట, నవంబర్ 23 : రైతుల భూములు భద్రంగా ఉండాలని కేసీఆర్ సర్కారు ధరణి తెచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణి తీసేసి పాత పద్ధతిని కొనసాగిస్తదట. ఇది దుర్మార్గపు చర్య. రైతుల భూములకు తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ పూర్తి భద్రత కల్పిస్తే, వాటిని కాంగ్రెస్ రద్దు చేస్తే మళ్లీ మనం అరిగోస పడక తప్పదు. ధరణి రద్దు చేస్తే దారిద్ర్యం చుట్టుకున్నట్టే. గ్రామాల్లో ధరణి రాకముందు ఎన్నో ఇబ్బందులు పడ్డం. అవన్నీ ఇప్పటికీ మర్చిపోతలేం. పట్వారీ, వీఆర్‌వోలు ఒకరి భూమి ఒకరి పేర రాసి కోట్లు గడించింద్రు. ఒక్క ఎకరం భూమి పట్టా కావాలంటే ఏళ్లు పట్టేది. భూముల గొడవలు ప్రతి గ్రామంలో ఎన్నో జరిగేది. రైతు బాధ చూసిన కేసీఆర్. భూములకు భద్రత కల్పించాలనుకున్నడు. అందుకే ధరణి తెచ్చిండు. ఇప్పుడు ఏ రందీ లేదు. భూములు ఎవరికన్నా రిజిస్ట్రేషన్ చేయాలంటే క్షణాల్లో పని అయిపోతుంది. నిమిషాల్లో పట్టామారి, వెంటనే హక్కు పత్రం ఇస్తున్నారు. ఎవ్వరినీ ప్రాదేయ పడకుండా మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలోనే ఈ పనులన్నీ అయిపోతున్నయ్. గంటల్లో ఇంటికి వెళ్లిపోవచ్చు. అప్పుడయితే ఏండ్లు పట్టేది. ధరణి పెట్టిన బీఆర్ఎస్‌కే మా మద్దతు. ధరణి రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్‌కు ఓటు ద్వారా బుద్ధి చెప్తాం.

–పిట్టల చంద్రమౌళి, ఆలింపూర్, బచ్చన్నపేట మండలం

ఈ గట్టున హ్యాట్రిక్ సీఎం

ఆ గట్టున అందరూ సీఎంలే

ఈ గట్టునుంటావా?
ఆ గట్టునుంటావా?

నీ ఓటు ఎవరికి?

తెలంగాణమా తేల్చుకో

## ఇప్పుడు దళారుల దందాలు లేవు..



చిల్పూరు, నవంబర్ 23 : తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో ఎలాంటి భూ సమస్యలు లేవు. దళారుల దందాలకు తావు లేకుండా దర్జాగా భూమి, కొనుగోలు అమ్మకాలు జరుగుతున్నాయి. గతంలో మాన్యువల్ పద్ధతిలో రికార్డులు రాసి, భద్రపరిచేవారు. దీంతో రైతులు అరిగోసపడ్డారు. భూమి ఒకరిది. కాస్తులో మరొకరు ఉండేవాళ్లు. దళారుల రాజ్యం నడిచేది. క్షేత్రస్థాయిలో భూమిని ఒకరు సాగు చేస్తే పట్టా మాత్రం ఇంకొకరి పేరుతో ఉండేది. దున్నే దొకడైతే భూమి పట్టాలను బ్యాంకులో పెట్టి రుణం తీసుకునేది మరొకరు ఉండేది. ఉన్న భూమి కంటే మాన్యువల్‌గా ఎక్కువ భూమికి పట్టాలు చేసేది. సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తెచ్చినంక దళారీ వ్యవస్థ అంతమైంది. కాంగ్రెస్‌కు ఓటేస్తే ధరణిని రద్దు చేస్తామంటున్నరు. అందుకే వారికి రైతులు మద్దతు ఇవ్వరు. బీఆర్ఎస్‌నే మళ్లీ అధికారంలోకి తెస్తరు.

–బోడపట్ల సదయ్య, రైతు, చిల్పూరు

